19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 21 మార్చి 2025


## యోగానంద

# నరసింహ ఏకాంతోత్సవం





**రామ కిష్టయ్య సంగన భట్ల...**

నృసింహస్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురు వారం రాత్రి చాలా సేపటి వరకు నిర్వహించిన శ్రీ లక్ష్మీ సమేత యోగానంద నరసింహుని ఏకాంతోత్సవ వేడుకలు నేత్ర పర్వంగా సాగాయి. స్వామి ఏకాంతోత్సవ సందర్భంగా, మహారాష్ట్ర లోని బిలోలికి చెందిన భక్తులు హర్గుల్ వార్ శంకర్ ప్రతి ఏటి లాగే సమర్పించిన వివిధ పుష్పాలతో ఆకర్షణీయంగా స్వాముల మూల విరాట్టులను అలంకృతుల గావించారు. రాత్రి 9.30 గంటలకు ప్రారంభమై రాత్రి చాలా సేపటి వరకు కొనసాగిన స్వామివారి ఏకాంతోత్సవ కార్యక్రమంలో ముందుగా ప్రధానాలయంలో, స్వామి ఉత్సవ మూర్తులను అలంకరించి, గరుడ స్థంభం వద్ద నిలిపి, ప్రత్యేక ఉత్సవ పూజలొనరించారు. వేద, శాస్త్ర, పురాణ, నృత్య, సంగీత, వాద్య, మౌన అదిగా గల సప్త ఆవరణ ప్రదక్షిణ లలో బోయీలు, భక్తులు స్వామివారిని ప్రధానాలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు తిప్పగా, భక్తులు అనుసరించారు. దేవస్థానం పౌరోహితులు పురుషోత్తమా చార్య , ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశర్మల మార్గ నిర్దేశకత్వంలో దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్ సంకటాల, వివిధ ఆలయాల అర్చకులు నంబి శ్రీనివాసాచార్య. రమణాచార్య, నరసింహ మూర్తి, అశ్విన్, వంశీలు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. సప్త ప్రదక్షిణల అనంతరం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఆలయ ప్రాంగణానగల మంటపం లోని ఊయలలో లక్ష్మీ, కళ్యాణ యోగానంద నృసింహుని పవళింపు గావించి, అలౌకికానంద భరితులైన భక్తజన సమక్షంలో కన్నుల పండువగా వైకుంఠ నాథుని, లక్ష్మీదేవి ఏకాంత వేడుకలను సాంప్రదాయ రీతిలో నిర్వ హించారు. పవళింపు సేవ, నీరాజనం, మంత్రపుష్పం, ప్రసాద వితరణాదులను నిర్వహించారు. విశేషార్చనలు చేశారు. వేదవిదుల మహదాశీర్వచనాన్ని గావించి, ప్రసాద వితరణ చేశారు.

**ఘనంగా వేంకటేశ్వర**

**పుష్పయాగం**

బ్రహ్మోత్సవాలలో భాగంగా గురు వారం రాత్రి శ్రీవేంకటేశ్వర స్వామి పుష్ప యాగాన్ని నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఉత్సవ పరిసమాప్తి సందర్భంగా కలియుగ వేలుపైన వెంకన్న ప్రీతికై దేవస్థాన యాజ్ఞకులు పురుషోత్తమా చార్య , వేదపండితులు బొజ్జా రమేశశర్మ, ఆచార్యత్వంలో ఆలయ ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసా చార్య, మోహనా చార్య, విజయ్,భక్తి శ్రద్ధాసక్తులతో వాసుదేవ ద్వాదశాక్షరీ గోపాల పూజ యుక్త (నాగవెల్లి)

2లో

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద

# 163 బిఎన్ఎస్ఎస్ అమలు



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి, 20 :** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబం దించిన ఉత్తుర్వులు గురువారంనాడు వెలువడ్డాయి. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులు గా వుండరాదని సూచించారు.అదే విధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగిం పులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహిం చరాదని పేర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీం నగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరిం చాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

# జోష్ నింపిన అల్ఫోర్స్ " బ్లింక్ "




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 20 :** ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల చాలా అవగాహన కల్పించాలని మరియు వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ఆచార్య యు.ఉమేష్ కుమార్, ఉపకులపతి, శాతవాహన విశ్వవిద్యాలయం,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ఇతర అతిధులతో కలసి స్థానిక వావిలాలపల్లి లోని పాఠశాల ప్రాంగణంలో " బ్లింక్" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళలపట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని మరియు అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. మన దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డా.వి.నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహించడం చాలా అభినందనీయమని

2లో

## దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం

# ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలి

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 20 :** దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరు ఆలోచన చేయాల ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్కెఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025, వన్ నేషన్ వన్ ఎలెక్షన్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలసి హజర య్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విభాగంలో గెలుపు ఓటములు సహజమని, ప్రతి విషయంలో ఒక్కొక్కరిరి ఒక్కో ఆలోచన ఉంటుందన్నారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని, నేడు విద్యార్థులు ముందుకు వచ్చి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. గెలుపు ఓటములు సహజమని పాల్గొనడం అతి ప్రధానమైన, విద్యార్థులు ఉన్నత ఆలోచనలతో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులు టివి. సూర్యం, ప్రిన్సిపల్ డా.ఏ. అశోక్, నాయకులు గిరి నాగభూషణం, ఆడువాల లక్ష్మణ్, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్లశ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్, చెట్పల్లి సుధాకర్, శరత్ రావు, రంగు మహేష్,

2లో

## పూర్వ విద్యార్థి స్పోర్ట్స్ టీ షర్ట్స్ వితరణ



**చురకలు విలేఖరి చిగురుమామిడి మార్చి 20 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోహెడలో 2002- 2003 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన శ్రీ సిహెచ్ సందీప్ రెడ్డి (సాఫ్ట్వేర్ యూ.ఎస్.ఏ ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందుర్తికి 10,000 .00 రూపాయల విలువచేసే స్పోర్ట్స్ టి షర్టును విద్యార్థులకు అందించడం జరిగినది. క్రితం కోహెడ పాఠశాలలో పనిచేసిన శ్రీ బి .ఓదెలు కుమార్ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు పదవ తరగతిలో కొంతమంది విద్యార్థులను దత్తతగా తీసుకొని రాత్రి ,పగలు చదివించడం జరిగినది.అందులో ఇద్దరు డాక్టర్స్ గాను,ముగ్గురు టీచర్స్ గాను, ఒకరు సైంటిస్ట్ గాను, మరియు ఇద్దరు మంచి కంపెనీలో సాఫ్ట్వేర్ గా వివిధ దేశాలలో పనిచేస్తున్నారు. దీనికి మూల కారణం మా సైన్స్ ఉపాధ్యాయుడని వారు కొనియాడారు. ఇందుకు గుర్తింపుగా ప్రస్తుతం పనిచేస్తున్న ఇందుర్తి పాఠశాలకు స్పోర్ట్స్ టి షార్ట్స్ ను అందించడం జరిగినది. ఇందులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. జయప్రద, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు అభినందించారు.

## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** ఆర్జీ టు జిఎం వెంకటయ్య కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.కారుణ్య నియామకాలలో భాగంగా చనిపోయిన /మెడికల్ ఇన్వలిడేషన్ అయినటువంటి 11 మంది మాజీ ఉద్యోగుల వారసులకు గురువారం రోజున జిఎం కార్యాలయంలో ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య నియామక పత్రాలు అందజేశారు.ఉద్యోగ నియామక పత్రాల అందుకున్న వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వారికి ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది.వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, గైరుహాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలనీ ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓ టు జీఎం ఏ.రాముడు, డిజీఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్చేజ్ అధికారి పండరీనాథ్, డివైపిఎం వంశీధర్ మరియు మాజీ ఉద్యోగుల వారసులు తదితరులు పాల్గొన్నారు.

## జోష్ నింపిన అల్వోర్స్ " బ్లింక్ "

**మొదటి పేజీ తరువాయి...**మరియు ప్రోత్సాహకాలను అందించడం చాలా ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగానంద నరసింహ ఏకాంతోత్సవం



**మొదటి పేజీ తరువాయి...**పుష్ప యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేంకటేశ్వర మందిరంలోని మంటపంలో, పంచవర్ణాలతో చక్రాబ్జమును చిత్రించి,పుష్పాలం కృత శోభాయ మాన పీఠమందు వేంకటనాథుని వేంచేపు చేసి, నలువైపులా ద్వార కుంభాల నుంచి రుక్, యజుర్, సామాధర్వణ వేదాలతో, శాస్త్ర సంగీతాది కళలతో స్వామి ని సేవించారు.ఈఓ శ్రీనివాస్, చైర్మన్ రవీందర్,ధర్మకర్తలు, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల ఏర్పాటు

**-పదోతరగతి పరీక్షలు రాయనున్న 8 ప్రభుత్వ, 3 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 480 మంది విద్యార్థులు**

**-ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణ హరి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థులను కేటాయించి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 250 మంది విద్యార్థులను కేటాయిస్తూ పదవ తరగతి పరీక్ష కేంద్రాలు రెండు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి కృష్ణ హరి తెలిపారు.జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపర్ డెంట్గా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి మనోహర్ చారి , డిపార్ట్మెంట్ ఆఫీసర్గా వెంకటరాణి,విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ చీఫ్ సూపర్ డెంట్గా సోమయ్య డిపార్ట్మెంట్ ఆఫీసర్గా రవీందర్ను నియమించారు, పదవతరగతి పరీక్షలకు మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 3 ప్రైవేటు పాఠశాలలకు చెందిన మొత్తం 480 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ఆయన చెప్పారు.పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయన్నారు పరీక్ష కేంద్రాల్లో హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని ఆయన చెప్పారు. ఈ నెల 21వ తేదీ (శుక్రవారం) నుంచి 04 ఏప్రిల్ 2025 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఉ. 9.30 నుండి మ.12.30 వరకు పరీక్షలు జరుగుతాయని ఎంఈఓ కృష్ణ హరి తెలిపారు.

# దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** ప్రవీణ్ రావు, క్రాంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మధ్యలోనే వెళ్ళి పోయిన అదనపు కలెక్టర్....**

ఎస్ కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025, వన్ నేషన్ వన్ ఎలెక్షన్ కార్యక్రమం నుండి జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత మధ్యలో నుండే వెళ్లిపోయారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ బిఎస్.లత మాట్లాడుతూ రాజకీయాలు కలుషితమై పోతున్నాయని ప్రస్తావించడంతో ఎమ్మెల్యే డా.సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. మీరు ప్రజాప్రతినిధా లేకా ప్రభుత్వ ఉద్యోగా అంటూ సీరియస్ అయ్యారు. దీంతో అదనపు కలెక్టర్ కార్యక్రమాన్ని సదుస్తుండగానే మధ్యలోనే వెళ్లిపోయారు.

# విద్య రంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

**-బడ్జెట్ లో విద్య రంగానికి మొండి చేయి**

**-కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకొరా నిధులు**

**-ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమాలిక్**



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 20 :** విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వమేనని ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి మొహమ్మద్ అక్రమ్ మాలిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం ముందు తలదించుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.57శాతం 0. 2 శాతం నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసిందన్నారు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగానికి కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ గత సంవత్సరం ఈ సంవత్సరానికి 0.2శాతం మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉన్నత విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు, కేటాయించడం తగదు. పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ గురించి ప్రస్తావన లేదని ఆయన విమర్శించారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు. సుమారుగా 11,600 కోట్ల రూపాయలను కేటాయిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటన్నారు. కస్తూరిబా ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం ఊసే లేదు డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిసా_మని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మంద రాకేష్ పట్టణ అధ్యక్షులు మహేష్ రూరల్ మండల అధ్యక్షులు అంకటి ప్రణయ్ పట్టణ నాయకులు సాయి చరణ్ జిల్లా సమితి సభ్యులు అరవింద్ మనోజ్ గర్ల్స్ విభాగం ప్రవళిక, సుష్మా సింధూ రవళి జ్యోత్స్న అక్షయ తన్మాయి రష్మిక తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల పరిహారం పంపిణీలో చేతివాటం

**-సుమారు రూ. 1కోటి చేతులు మారినట్లు సమాచారం...?**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 20 :** జగిత్యాల జిల్లా లోని రైతులు రైల్వే లైన్ నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణలో పలు ప్రాంతాల రైతులు సాగు భూములను కోల్పోయారు. భూ నిర్వాసితుల పరిహారంతో పాటు వడ్డీ కూడా చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అయితే ఆదాయపరిమితికి మించి పరిహారం మంజూరు కాగా సదరు రైతులకు సంబంధించి ఆదాయపరిమితి నిబంధన ద్వారా లబ్ధిపొందెందుకు ఒక్క రైతుకు ఐదులు ఐదు, ఆరు రైతులను చూపించి పరిహారం విషయంలో పన్ను మినహాయింపు ద్వారా లబ్ధిపొందెందుకు అక్రమాలకు పాల్పడ్డారు. దీనిపై కేంద్ర ఇన్కమ్ టాక్స్ అధికారులు 12 మంది మధ్యాహ్నం నుండి రాత్రి 9 గంటల వరకు ఫైళ్లను పరిశీలించారు. సుమారు 300 మంది రైతులకు పరిహారం మంజూరు కాగా ఇందులో 100 మంది రైతులకు పరిహారం విషయంలో అక్రమాలు జరిగాయాని గుర్తించారు. సుమారు కోటికి పైగా ఐటీ నిబంధనలకు విరుద్ధంగా చేతులు మారినట్లు తెలుస్తుంది. 2019 లో జరిగిన ఈ కుంభకోణంలో అప్పటి ఆర్డీఓ కార్యాలయంలో కీలక అధికారితో పాటు మరో ఇద్దరు ఉద్యోగులు ఓ ప్రైవేట్ టాక్స్ కన్సల్టెంట్ కీలక పాత్ర పోషించినట్లు సమాచారం.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**-రెండు పరీక్ష సెంటర్లు, పరీక్ష లు రాయనున్న 317 మంది విద్యార్థులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (20) :** తెలంగాణ రాష్ట్రం లో విధ్యశాఖ అధ్వర్యంలో నిర్వహించే భోర్డు పరిక్షలకు జగిత్యాల ఇబ్రహీంపట్నం మండలం లో గల మోడల్ స్కూల్ ఇబ్రహీంపట్నం ,జడ్పీహెచ్ఎస్ గోధూర్ పాఠశాలలో శుక్రవారం నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు. గురువారం పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలిం చారు.అనతరం మాట్లాడుతూ మోడల్ పాఠశాలలో 226 మంది విద్యార్థులు గోధూర్ పాఠశాలలో 91 మంది మెత్తం 317 మంది విద్యార్థులు పరీక్షల రాయబోతు నారని,వారికి కావలసిన టువంటి త్రాగునీరు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫ్యాన్లు లైట్లు అన్ని వసతులను ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించినట్లుగా తెలియ జేశారు.విధ్యర్థుల తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి పిల్లలని సకాలం లో పరీక్షా కేంద్రంలో పంపించాలని విద్యార్థిని విద్యార్థులు కానీ విధులు నిర్వహించేటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కానీ ఎవరు కూడా మొబైల్ ఫోన్స్ , ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురాకూడదన్నారు.ఈ విషయాలను తల్లిదండ్రులుగమనించి పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఉండకూడదన్నారు.

# వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల సంబరాలు

**-ఇబ్రహింపట్నం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల చిత్ర పటాలకు పాలభిషేకం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (20) :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో బి. సి రిజర్వేషన్ 42% అమలు మరియు ఎస్. సి వర్గీకరణ బిల్లు అమలు అయినందున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్ర%శీ% లో కోరుట్ల నియెజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అధ్వర్యం గురువారం మండల కేంద్రం లోని ఇందిరమ్మ చౌక్ వద్ద బిసి బిల్లు అమెదం పట్ల బాణసంచా పేల్చి. మిఠాయిలు పంచి సంబరాలు జరిపుకుని భావి భారత ప్రధాని పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సి మహేష్ కుమార్ ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,బిసి మంత్రి పొన్నం ప్రభాకర్,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలకు పాలభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు, సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ ,మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్,నాంపల్లి వెంకటాద్రి,బుర్రి ముత్యం,క్యాతం తిరుపతి రెడ్డి, అమృత తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 20 :** మామిడి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు, వ్యాపా రులకు ఇబ్బందులు లేకుండా చూడా లని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల రూరల్ మండలం జగిత్యాల చల్గల్ మార్కెట్ యార్డులో రూ.1 కోటి 70 లక్షలతో నిర్మిస్తున్న ఫ్లాట్ ఫారంను పరిశీలించి పనులు నాణ్యతగా జరిగేలా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 1 కోటి రూపాయలతో సీసీ రోడ్లు, మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టామని, మార్కెట్ అభివృద్ధికి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానన్నారు.రూ.7 కోట్లతో మ్యంగో మార్కెట్ లో షెడ్లు నిర్మాణం చేపట్టామని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1 కోటి 70 లక్షలతో రైతులు ధాన్యం ఆరబెట్టడానికి ఫ్లాట్ ఫారం నిర్మాణం,రెండవ సారి అవకాశం కల్పించిన రైతులకు మార్కెట్ల ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రాష్ట్రంలో 52 మార్కెట్లకు గాను జగిత్యాల,రాయికల్ మార్కెట్లకు మాత్రమే నిదులు మంజూరు అయ్యాయ న్నారు. రైతు పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశం లో ఎక్కడాలేని విధంగా మొదటి ఏడాది 21 వేల కోట్ల రుణమాఫీ చేశారని, రైతు భరోసా 3 ఎకరాల వారికి విడుదల చేయటం జరిగిందని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరి కీ తెలిసిందేనని రైతులు ఆలోచన చేయాలన్నారు. త్వరలోనే సీడ్ ప్రసెస్ యూనిట్ పూర్తి చేస్తామని, రోళ్ళవాగు షెటర్ ఏర్పాటు చేసి పూర్తి చేస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు దామోదర్ రావు,రాధ రవీందర్ రెడ్డి,నాయకులు ఎల్లారెడ్డి,సురేందర్ రావు,బాలా ముకుం దం,మహేశ్వర్ రావు,గిరినాగ భూషణం, ఆడువాల లక్ష్మణ్, అధికా రులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చురకలు విలేకరి, ఎండపల్లి, మార్చి 20 :**



ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెల్గటూర్, ఎండపల్లి మండలాలకు చెందిన 103 మంది లబ్ధిదారులకు రూ.38.07లక్షల విలువ గల చెక్కులు మంజూరయ్యాయి. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, బీసీ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు,, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మరియు ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎస్సి విద్యార్థులకు కంపాక్స్‌ల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవతరగతి చదువు తున్న విధ్యర్థులకు బర్దిపూర్ గ్రామానికీ చెందిన ఎస్ ఎం వై ఫౌండేషన్ అధ్యక్షులు సొంతి మోహన్ యోగి గురువారం కంపాక్సు, పెన్నులు పంపిణీ చేశారు. అనతరం మోహన్ యోగి మాట్లాడుతూ పదవతరగతిలో మంచి మార్కులు సంపాధించి పాఠశాల కు మరియు తల్లితండ్రులకి మంచి పేరు తిస్కారావాలని , రానున్న రోజుల్లో ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్కరు ఉండాలని తాము పుట్టిన గ్రామానికి మంచిపేరు తీసుకరావాలన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు, విధ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడుకి సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 20 :** ఈరోజు పట్టణం లోని జువ్వాడి భవన్ లో ఇటీవల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షడు గా నియామకమైన నాయిని సురేష్ గౌడ్ ని జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు కొండపెల్లి కరుణాకర్ రావు మరియు పట్టణ, మండల నాయకులు గానుముగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి మరియు మెట్టుపల్లి పట్టణ నాయకులు మర్రి సహాదేవ్, మార్గం గంగాధర్, పిప్పర రాజేష్, డాక్టర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లు, పెన్నులు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 20 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామం లోని 10 వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు గ్రామ యువ నాయకులు అల్లం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పరీక్షల్లో మంచి మార్కులు సాదించి గ్రామానికి పేరు తేవాలని ఆకక్షించారు.

# ధర్మపురి క్షేత్రంలో భక్తజన సందోహం...

## -అవధులు దాటిన భక్తి పారవశ్యం



**రామ కిష్టయ్య సంగన భట్ల....**

దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్ట మైన రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా, గోదావరి తీరస్థ పవిత్ర తీర్థంగా పేరెన్నికగన్న ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నర సింహ (ఉగ్ర, యోగానంద, శ్రీ వెంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల సందర్భంగా గురు వారం ధర్మపురి పట్టణంలో భక్తి పారవశ్యం అవధులు దాటింది. "తడి బట్ట స్నానాలయ్యో నరసయ్యా, నీ గుళ్ళో పూజలయ్యో, చంకనా బాలాలయ్యో నరసయ్యా, నెత్తిమీద ముళ్ళాలివిగోబీ గండి దాటి మేమొస్తిమో నరసయ్యా, గట్టెక్కించి మమ్ము దోలవో" అంటూ జానపద బాణీలలో రాష్ట్రేతర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తుల భగవన్నామ స్మరణలతో, గీతాలా పనలతో క్షేత్రం మారు మోగింది. ఔరంగాబాద్, చంద్రాపూర్, నాందేడ్ లాంటి సుదూర ప్రాంతాల నుండి ప్రత్యేక మరియు ఆర్టీసి బస్సులలో ప్రాచీన వంశ పారంపర్య ఆచార క్రమంలో వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దర్శనార్థం ఆలయాల ముందు వేచి నిలుచున్నారు. ప్రధానాలయాలలో పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పూజలు, నిత్య కళ్యాణ, ప్రత్యేక పూజలు దేవస్థాన ఆస్థాన వేద పండితులు రమేశ్ శర్మ, నంబి శ్రీనివాసాచార్య, నేరేళ్ల శ్రీనివాసా చార్య, నరసింహ మూర్తి, రమణాచార్య, అశ్విన్, వంశీ, విజయ్, కిరణ్, వామన్, మోహన్, ప్రవీణ్, సంబంధిత ఆలయాల అర్చకులు, దేవ స్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, కమిటీ చైర్మన జక్కు రవీందర్, సభ్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్యంగా కోరిన కోర్కెలు తీర్చే ప్రధాన దైవమైన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ ఏకాంత ఉత్సవ సందర్భంగా మూల విరాట్టులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

**దేవస్థానంలో మెక్కులు తీర్చుకున్న భక్తులు**

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా గురు వారం వంశపారంపర్య ఆచార ఆచరణ నేపథ్యంలో రాష్ట్రం నలుమూలల నుండే కాక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుండి ఎతెంచిన భక్త జనం దేవస్థానంలో మెక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ అనంతరం నిర్వహించే స్వాముల ఏకాంతోత్సవ వేడుకలలో భాగస్వాములు కావడం సనాతన సాంప్రదాచారణ కాగా, సుదూర ప్రాంతాలనుండి ఏటా సాంప్రదాయాలను ఆచరిస్తున్న భక్తులు పిల్లా పాపలతో గోదావరి నదికి మూటా ముళ్ళే నెత్తిన పెట్టుకు వచ్చిన భక్తులు, మంగళ స్నానాలను ఆచరించి, గోదావరి మాతను అర్చించి, దాన ధర్మాలను ఆచరించి, వివిధ ఆలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. ప్రధానంగా నారసింహ ప్రధానాలయంలో కోడె మెక్కులు, గండా దీపం, పట్టే నామాలు, కోరమీసాలు తదితర మెక్కులు తీర్చుకుని, స్వామి సన్నిధిలో తమ కోర్కెలు తీరా లని ముడుపులు కట్టారు.

**గోదావరిలో ఘనంగా చక్ర తీర్థం**

శ్రీయోగానంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధ వారం రాత్రి గోదావరి నదిలో స్వామి వారల చక్రతీర్థం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముప్పురు స్థానిక దైవాల రథాలను ప్రధాన రహదారి గుండా నంది విగ్రహ చౌరస్తా వరకు ఊరేగింపు జరిపిన అనంతరం రాత్రి 8.30 గంటలకు మంగళ వాద్యాలు, వేద మంత్రాల మధ్య స్వాముల ఉత్సవ విగ్రహాలను గోదావరి నది పైభాగం వరకు భక్త జనం తోడురాగా తీసుకవెళ్ళి నదినీటి సమీపాన ఆసీనుల గావించారు. అవభృత స్నానాలు ఆచరించిన అనంతరం స్వాములకు షోడశో పచార పుజలు గావించారు. స్వాముల పాదాలు స్పృశించిన నదీజలాలను భక్తులపై సంప్రోక్షణగా వించారు. దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ , కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, దేవస్థాన యాజ్ఞికులు పురుషోత్తమా చార్య, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, వివిధ ఆలయాల అర్చకులు, వేద పండితులు, దేవస్తాన కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ బాధ్యులు, సిబ్బంది, భక్తులు యేడాదికో సారి మాత్రమే రథోత్సవం నాటి రాత్రి నిర్వహించే అపురూప కార్యక్రమంలో భాగస్వాములైనారు. ఆ తర్వాత సాంప్రదాయాచణ ప్రకారం మధ్వాచారి రాం కిషన్, సందీప్ ఇళ్ళలో పూజలందుకుని, రాత్రి విందు భోజనం ఆరగించి, ఊరేగింపుగా దేవస్థానానికి తిరిగి వచ్చిన అనంతరం పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహించి, దైవాలను కీర్తించారు. సంతాన ఫలాపేక్ష గలిగిన వారికి మాల ధారణగా వించారు. సి ఐ రాం నర్సింహా రెడ్డి,ఎస్ ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

**ఆకట్టుకున్న సంగీత విభావరి**

బ్రహ్మోత్సవాలలో భాగంగా శేషప్ప కళా వేదికపై సంగీత రత్న కొరిడే నరహరి శర్మ ఆద్వర్యంలో నిర్వహించిన డాక్టర్ గుండి జగదీశ్ శర్మ, శశికళ బృందం,నిర్వహించిన సంగీత విభావరి ఆకట్టుకుంది. దేవ స్థానం అర్చకులు చక్రపాణి కిరణ్ చే దోపు కథ, శ్రీరాం భట్టార్ హరికథ, శ్రీ లక్ష్మీ నరసింహ నాట్య మండలి వారిచే వీర పాండ్య కట్ట బొమ్మన పౌరాణిక నాటకం చెరగని ముద్రలు వేశాయి.

**దేవస్థానానికి గణనీయ ఆదాయం**

బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానానికి గణనీయ ఆదాయం చేకూరింది. ఈ నెల 10నుండి 19 వరకు 10రోజులకు గాను వివిధ టికెట్ల ద్వారా 23,28,707 రూపాయలు, ప్రసాదాల ద్వారా 23,92,835 రూపాయలు, అన్నదానం ద్వారా 6,26,488 రూపాయలు మొత్తం 53,48,030 రూపాయల ఆదాయం లభించింది.గత సంవత్సరం కంటే అదనపు ఆదాయం సమకూరినట్లు ఏ సీఈ ఓ శ్రీనివాస్ సంకటాల తెలిపారు.

# పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. గురువారంపెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు (చందపల్లి) లో , టి యు ఎఫ్ ఐ టి సి ప్యాకేజి నెంబర్ - 7 ద్వారా ?35,60,000/- రూపాయల నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డును మున్సిపల్ అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చెయ్యడం జరుగుతుంది అని ఇప్పుడు ప్రారంభోత్సవం చేసుకున్నటువంటి రోడ్డు గత వర్షాకాలంలో 15వ వార్డు ప్రజలు,స్కూల్ పిల్లలు, హాస్పిటల్ వెళ్లే వారు నడవాలంటే నడవలేని పరిస్థితి ఉండే అని గురువారం టి యు ఎఫ్ ఐ డి సినిధుల ద్వార 500 మీటర్ల సిసి రోడ్డును ప్రారంభించుకోవడం జరిగిందని అలాగే చందపల్లి నుండి తుర్కలమందికుంట వరకు ఇటీవలే బిటి రోడ్ పూర్తి చేసుకోవడం జరిగింది అని దానికి లింక్ అయి ఉన్నటువంటి 500 మీటర్ల సీసీ రోడ్ అయిన బిటి రోడ్ అయిన సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరుగుతుం దని చందపల్లిలో దరిదాపు మంచినీటి సరఫరా 90% పూర్తి చేయడం జరిగింది అని ఇంకా 10% సరఫరా ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే పూర్తిగా మరమ్మతులు చేసి వేసవి కాలంలో మంచినీటి సరఫరా ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు పెద్దపల్లి పట్టణంలో దాదాపుగా 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలతో మురికి కాలువలు సీసీ రోడ్లు పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని ఇంకా 20 కోట్ల రూపాయల పనులు పురోగతి లో ఉన్నాయని అవి కాకుండా 15 కోట్ల రూపాయల పనులను అంచనా వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ ఉన్నటువంటి పనులను అన్ని వార్డుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు..ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, తాజా మాజీ కౌన్సిలర్ నేతెట్ల స్వరూప కొమురయ్య, వెంకటేష్, శ్రీనివాస్, నూగిల్ల మల్లయ్య, సంపత్, శ్రీను, శంకరయ్య మరియు ,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మాజీ కౌన్సిలర్లు,వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను పై ఐదు శాతం తగ్గింపు




**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, మార్చ్20 :** ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని మునిసిపల్ అభివృద్ధికి సహకరించాలని. అలాగే బకాయిలు చెల్లించి వచ్చే వార్షిక వార్షిక సంవత్సరం2025-2026 ఇంటి పన్ను పై ఐదు శాతం రిబేటును సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని అన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ మంజూరి పత్రాల పంపిణి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 20 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరి పత్రాలను లబ్ధిదారు లకు పంపిణీ చేశారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాలకు చెందిన 103 మంది లబ్ధిదారులకుగాను రూ.38.07 లక్షల విలువ గల నిధులు మంజూరి కావడంతో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేర కు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అను మాల మంజుల,నాయకులు గండ్ర శ్రీకాంత్ రావు, సందీప్ రెడ్డి, నరేష్ గౌడ్,ఉదయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 20 :** ఈరోజు జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్ ఆదేశాలతో మెట్ పల్లి పట్టణ మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఐదు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం ముందర మున్సిపల్ కమిషనర్ శ్రీ టీ మోహన్ ప్రారంభించారు కమిషనర్ మాట్లాడుతూ ఎండాకాలం దృశ్య ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,టి పి ఓ రాజేంద్రప్రసాద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, టిఎంసి సోమిడీ శివ,జు. ఆ ప్రగతి, రమ్య,ముజీబ్ నరేష్ మహిళా సంఘం సభ్యులు బబ్బురి లక్ష్మి చెరుకూరి పద్మ శ్రీలత,కార్యాలయ సిబ్బంది,మరియు ప్రజలు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 20 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మండలేశ్వర స్వామి ఆలయ సమీపంలో గోగికార్ రాములు, గోడికె శంకర్ వారి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందాలంటే త్రాగునీరు ఎంతో ఉపయోగ కరమని నిత్యం జాతీయ రహదారి పై వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండడం వాహనదారులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు గోగికార్ మహేందర్, గోలి శ్రీనివాస్, పంబాల రాము, భూమన్న, సీపెల్లి రవీంధర్, సుధాకర్, కిషోర్ సింగ్, రాజు, భరత్, అజయ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రపురిలో సామూహిక గీతా పారాయణం

**-ఈనెల 23న మంథనికి రానున్న పీఠాధిపతులు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** వేద మంత్రాల నిలయం మంత్రపురిలో ఈనెల 23న గీతా పారాయణం నిర్వహించడానికి వేదికగా మారింది.గంగమ్మ ఒడిలో గౌతమేశ్వరుడు వెలిసిన నేల... శీలేశ్వరుడు, సిద్దేశ్వరుడి రూపంలో ఆది బిక్షువు ఆశీస్సులు అందిస్తున్న చరిత... భక్తుల కొంగు బంగారంగా కొలువు దీరిన మహాలక్ష్మి... లక్ష్మీ నారాయణుడి సేవలో తరిస్తున్న ధరిత్రి... శతాబ్దాల చరిత కలిగిన మంత్రపురి వేద ఘోషల నడుమ అలరారుతూ మంథనిగా భాసిల్లుతోంది... ఇంతటి భవ్యమైన మంత్రకూటమి అరుదైన కార్యక్రమానికి వేదిక కాబోతోంది.

**గీతా పారాయణం...**

ఇంటింటికి భగవద్గీత కార్యక్రమం పేరిట 650 రోజులుగా మంథనిలో గీతా పారాయణం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. నిరంతరం వేద మంత్రోచ్చారణలు వినిపించే మథని మరో అరుదైన ఘనతకు వేదిక కాబోతోంది.

**5 వేల మంది...**

మంథని వేదికగా భగవద్గీత పారాయణ కార్యక్రమం నిరవధికంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఈ నెల23న సామూహికగీతా పారాయణం నిర్వహిస్తున్నారు.5వేల మంది ఏక కాలంలో గీతా పారాయణం చేయనున్నారు.పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్ వేదికగా ఈ కార్యక్రమం సాగనుంది.

**సనాతన ధర్మ ప్రచార ఆధ్వర్యంలో...**

బ్రహ్మశ్రీ గట్టు నారాయణ గురూజీ నేతృత్వంలో ప్రారంభించిన సీతారామ సదన్ సహకారంతో... సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అత్యంత అరుదైన ఈ కార్యక్రమం కోసం సన్నహాలు చేస్తున్నారు.

**పీఠాధిపతులు...**

నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే సాధ్యం అయ్యే ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి ఆధ్యాత్మిక క్షేత్రం మంత్రపురిలో నిర్వహిస్తుండడం విశేషం. పలువురు పీఠాధిపతుల సమక్షంలో సామూహిక గీతా పారాయణం కార్యక్రమం నిర్వహించనున్నారు. రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, విజయక్రాంతి పత్రిక యాజమాన్యం చిల్లప్పగారి విజయ, రాజంలు హాజరు కానున్నారు. అత్యంత వైభవంగా జరుగుతున్న సామూహిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# తహసిల్దార్ సుజాతను సన్మానించిన నాయకులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 20 :** ఎల్లారెడ్డిపేట మండల తహసిల్దారుగా సుజాత బాధ్యత లు స్వీకరించారు.ఈ సందర్భంగా గురువారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కలిసి శాలువలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ షేక్ సాబేర బేగం , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి, పొన్నాల తిరుపతిరెడ్డి, మశెట్టిపల్లి బాలయ్య, మెండే శ్రీనివాస్ యాదవ్ , మేడిపల్లి



రవీందర్, గణేష్ నాయక్,మాజీ సర్పంచ్ ముక్క శంకర్, బానోత్ రాజు నాయక్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు నాయకులు వంగ మల్లారెడ్డి, బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చాగౌడ్ శ్రీనివాస్ గౌడ్, మద్దుల పద్మా రెడ్డి, ఎడ్ల రాజ్ కుమార్, పందిర్ల సుధాకర్ గౌడ్, అంజిరెడ్డి, బాలచందర్ యాదవ్, మూర్తి వెంకటేష్,ఉప్పుల రవి, అనిల్ నాయక్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు,బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో,,,,,, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి ఆధ్వర్యంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు మాజీ ఏఎంసి చైర్మన్లు గుల్లపల్లి నరసింహారెడ్డి అందె సుబాష్, నాయకులు పి పరుశు రాములు గౌడ్, సీత్యానాయక్, పుణ్యా నాయక్, ఆజ్మీరా తిరుపతి నాయక్, ప్రమోద్ తదితరులు తహసిల్దార్ సుజాతను కలిసి శాలువులు కప్పి అభినందనలు తెలిపారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 20 :** ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట లో మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లారపు సంతోష్ రెడ్డి గారు రావడం జరిగింది వారు మాట్లాడుతూ ఒకే దేశంఒకే ఎన్నిక అనే గొప్ప సంకల్పం అప్పుడు అటల్ బిహారీ వాజ్ పాయ్ గారు దీనిని తీసుకు రావడం జరిగింది మరియు ఇలా నిర్వహించడం వలన ఆర్థికంగా దేశం అభివృద్ధి చెందుతుంది అంతే కాకుండా సమయం వృధా కాదు ఇలా నిర్వహించడం ద్వారా నాయకు లు పాలనపై దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తారు,ఇట్టి కార్యక్రమాన్ని దేశ పౌరులుగా మనందరి బాధ్యత మనమందరం ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని వారు సూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి గారు మరియు సీనియర్ నాయకులు బుగ్గారెడ్డి, కంచర్ల పరుశరాములు, కోనేటి సాయిలు, గాల్ రెడ్డి, ఉచిది శరత్ రెడ్డి చందుపట్ల లక్ష్మారెడ్డి బొమ్మాడి స్వామి,నంది నరేష్, కిరణ్‌నాయక్,ఉడుగుల యాదగిరి, దాసరి గణేష్,దాసరి పూర్ణిమ, ప్రవంతి వంగల రాజు, ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి నిమ్మలసత్యం,ఇట్లా శ్రీశైలం, శాగా లక్ష్మణ్,దయాకర్ రెడ్డి,గంటరవి, బాల య్య,దేవయ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరల్డ్ స్పారో డే పై అవగాహన



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (20) :** జగిత్యాల జిల్లా ఇబ్ర హింపట్నం మండలం లోని కోమటి కోండాపూర్ గ్రామంలో గురువారం మార్చ్ 20 వ తేదిని పురస్కరించుకొని" ప్రపంచ పిచ్చుకల దినోత్సవం పై మం డల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ను ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు.సాంకేతిక అభివృద్ధిలో భాగంగా పెరిగిన కాలు ష్యం, చరవాణుల వాడకంలో భాగంగా పెరిగిన రేడియేషన్లు పిచ్చుకల మను గడకు ముప్పు వాటిల్లడానికి ప్రధాన కారణాలు. నేటి ఏకో సిస్టంలో ప్రతి జీవికి ప్రాధాన్యత ఉంటుంది, కావున వాటి ప్రాణాలతో మనం ఆడుకుంటే మన ప్రాణాలతో ప్రకృతి ఆడుకుం టుంది.పర్యావరణ పరిరక్షణలో పిచ్చు కల భాధ్యతను గుర్తు చేస్తూ ఉన్న కొద్ది పక్షులనైనా కాపాడుకోవడం కొరకు రానున్న వేసవిలో వాటికి ఆహరంగా గింజలు,దాహర్తి తీర్చడం కొరకు ఇంటి ముంగిట పాత్రల్లో నీళ్లు అందుబాటులో ఉంచాలని అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా విద్యార్థులు తయారు చేసిన పక్షుల గూళ్ళు అందరిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ఉపాధ్యా యులు సుధారాణి,విశాల్, నర్మద,రాణి, జ్యోష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 20 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులుగా ఆర్.ఎం.పి పాతూరి ప్రవీణ్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, డైరెక్టరు శెట్టిపల్లి బాలయ్య , మెండే శ్రీనివాస్ యాదవ్ ,మర్రి నారాయణరెడ్డి , పట్టణ అధ్యక్షులు చెన్నిబాబు,నాయకులు బండారి బాల్ రెడ్డి ,గోగూరి శ్రీనివాస్ రెడ్డి ,నంది కిషన్, పందిర్ల సుదాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** సుల్తానాబాద్ మండలం లోని సుద్దాల గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పినటువంటి పథకాలపై జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ ఉద్దేశించి మాట్లాడారు. లేబర్ కార్డు, సుకన్య సమృద్ధి యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, జీవన జ్యోతి యోజన,ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వృద్ధాశ్రమం, మిషన్ వస్త్యల్య స్కీం, పోషణ అభియాన్ స్కీం, నష ముక్తి భారత్ స్కీం, మహిళ చట్టాలపై మరియు హక్కుల గురుంచి వివరిస్తూ, మహిళ సాధికారత దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ల గురుంచి తెలియజేశారు. ఋతు క్రమం మరియు పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీమతి కె. కృష్ణవేణి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీమతి పి. స్వరూప, సీనియర్ మేట్ నరేష్ మరియు గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 20 :** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేశారు.బడుగు బలహీనలా నేత ఉద్యమ నాయకుడు ఎందరో పేద ప్రజలకు నేనున్నా అనే భరోసా ఇచ్చిన నాయకుడు మంచి మనసున్న మారాజు హుజురాబాద్ ప్రజలు మల్కాజ్గిరి ప్రజల ఆశీస్సులతోనే ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు ఆది రెడ్డి, ముత్యాల రవీందర్, కొండల్ రెడ్డి,విష్ణుమూర్తి,దాసారపు ప్రభాకర్,అమృత ప్రభాకర్, శ్రీనివాస్ అశోక్ నాగరాజు ఉడుత కుమార్, హరీష్ రెడ్డి, శ్రీనివాస్ ,రాయ శెట్టి కుమార్, తిరుమల్ ,కొండల్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పెనాల్టీ విధానం రద్దు చేయండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21 :** సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుడు ఒక్కరోజు పనికి రాకపోతే కార్మికుడు పనిచేసిన వేతనం నుండి రికవరీ విధానం రద్దు చేయాలి అని ఆర్జీ-3 సివిల్ కాంట్రాక్టర్స్ జీఎం సివిల్ డైరెక్టర్ ఆపరేషన్ సూర్యనారాయణ, డైరెక్టర్ పి అండ్ పి వెంకటేశ్వర్లు కి గురువారం కొత్తగూడెంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్టర్స్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల గైర్హాజరు పేరిట సింగరేణి యాజమాన్యం బిల్లునుండి వేలాది రూపాయలు పెనాల్టీ రూపంలో రికవరీ చేస్తుందన్నారు. దీనివలన మేము ఆర్థికంగా చాలా నష్టపోతున్నామన్నారు. లేబర్ సప్లై టెండర్లలో పనిచేస్తున్న కార్మికులఒక రోజు హాజరు కాకపోతే



720/- రూపాయలు కోత విధించడం జరుగుతుందన్నారు. అలాగే పని స్థలంలో కార్మికులకు ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందిస్తుందని తదుపరిహాస్పిటల్ నిర్వాహక ఖర్చులు కూడా సింగరేణి సంస్థనే భరించాలన్నారు. ఇట్టి విషయం కొన్ని నెలలుగా సింగరేణి యాజమాన్యానికి పై అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లినప్పటికీ దీని పరిష్కారానికి కమిటీ వేశామని నోటు పెట్టామని కాలయాపన చేస్తూ పరిష్కరించక కాంట్రాక్టర్ కి కార్మికుల మధ్య గొడవలు జరిగే విధంగా యాజమాన్యం తీరు ఉంది అని అధికారులకు తెలియజేశారు. ఈ పెనాల్టీ ల కారణంగా ఆర్జి-3 ఏరియాలో కాంట్రాక్టర్స్ గత కొంతకాలంగా లేబర్ సప్లై టెండర్లు కాంట్రాక్టర్స్ వేయడం లేదు. కాబట్టి ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం పేనాల్టీ సిస్టం రద్దు తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ పెనాల్టీ విధానాన్ని రద్దు చేయకుంటే కాంట్రాక్టర్స్ మనుగడ ప్రశ్నార్ధకరంగా మారే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో డి. శంకరయ్య,ఇ. ఓదెలు,జి.ఓదెలు,ఎన్.సమ్మయ్య, ఎన్.శంకర్, కే.సదయ్య, వి. రవీందర్ రావు,తిరుపతి తదితర కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

# భారతదేశం ఎన్నికల విధానంలో సమూల మార్పులు జరగాలి

**చురకలు ప్రతి నిధి,కరీంనగర్, మార్చి, 20 :** భారతదేశ ఎన్నికల విధానంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ( జమిలి ఎన్నికలు) విధానం అత్యవసరమని నగర పశ్చిమ జోన్ వన్ నేషన్, వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి అన్నారు. నగర పశ్చిమ జోన్ పరిధిలోని డివిజన్ల రాష్ట్ర, జిల్లా ,జోన్ల బిజెపి నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులతో వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ వెస్ట్ జోన్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు, సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ



దేశంలో, రాష్ట్రంలో, పార్లమెంటుకు శాసనసభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ఖర్చు బాగా తగ్గుతుందని, తరచుగా వివిధ కారణాలతో ఎన్నికలు జరగడం వల్ల దేశం ,రాష్ట్రం అభివృద్ధిలో కుంటు పడుతుందని, ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానంలో ఎన్నికలు నిర్వహించాలని అన్నారు, ఇట్టి ఎన్నిక విధానంపై అన్ని డివిజన్లకూడలిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. సమావేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, నాయకులు దూబాల శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, బండ రమణారెడ్డి,ఎన్నం ప్రకాష్, వాసు, కో కన్వీనర్ ఎలకపల్లి రమేష్, తిరుమల్ రెడ్డి, ప్రసన్నారెడ్డి సిద్ధి సంపత్, ఉప్పరపల్లి శ్రీనివాస్, పర్వత మల్లేశం, కర్ర ప్రభాకర్ రెడ్డి ,నరోత్తం రెడ్డి, బండారి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటాం

## -బేగంపేట బ్యాంకు మా గ్రామంలో ఎందుకు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** రామగిరి మండలం రత్నాపూర్ లోని యూనియన్(ఆంధ్రా బ్యాంకు) బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్ పల్లె. ప్రతిమ పీవీరావు లు అన్నారు. ఈ మేరకు అన్ని పార్టీల నాయకుల, గ్రామస్థులతో సంతకాల సేకరించి, గురువారం కరీంనగర్ లోని యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో డీజీఎం కు వినతి పత్రాన్ని అందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సుమారు గత 40 సంవత్సరాల క్రితం ఆంధ్రాబ్యాంక్ ను గ్రామంలో ఏర్పాటు చేసారు. సింగరేణి ఉద్యోగుల కోసం మరియు స్థానిక నాలుగు గ్రామాల కోసం ఈ బ్యాంకును అప్పట్లో ఏర్పాటు చేసారు. ఈ బ్యాంకు తదనంతరం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని




సెంటినరికాలనీలోని సింగరేణి సి-2 క్వార్టర్లలోకి తరలించి 30 సంవత్సరాలు దాటింది. గత 10 సంవత్సరాల క్రితం ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించడానికి ప్రతిపాదనలు తయారు కాగా అప్పట్లో గ్రామస్థులు అడ్డుకోవడం జరిగింది. ప్రస్థుతం మా గ్రామంలో బేగంపేట యూనియన్ బ్యాంక్ బ్రాంచ్, మా రత్నాపూర్ గ్రామ యూనియన్ బ్యాంకులు ఉన్నాయి. ఇప్పటికే రత్నాపూర్ బ్యాంకులో ఎటిఎం మిషన్ ను తోలగించారు. త్వరలో ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరళించడానికి టెండర్లు పిలిచినట్లు తెలిసింది. మా రత్నాపూర్ గ్రామంలో ఉన్న బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరళించి, బేగంపేట గ్రామంలో ఉండాల్సిన యూనియన్ బ్యాంకును మా గ్రామంలో ఉంచడం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. మా రత్నాపూర్ బ్యాంకును తరళిస్తే గ్రామస్థులం అడ్డుకుంటామని ఆమె తెలిపారు. సెంటినరికాలనీలో ఎస్.బి.ఐ బ్యాంకును పూర్తిగా మరమ్మత్తులు చేసి సింగరేణి యాజమాన్యం అప్పగించింది. ఇక్కడ రత్నాపూర్ ఆంధ్రాబ్యాంకు సింగరేణి పరిధిలో ఉన్న యాజమాన్యం పట్టించుకోవడం లేదనీ తెలిసింది. అవసరమైతే మీ అధికారులు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇక్కడే మరమ్మత్తులు చేయించి బ్యాంకును తరళించవద్దనీ ఆమె కోరారు. మా గ్రామంలో మా బ్యాంకును ఉంచి, బేగంపేట బ్రాంచ్ బ్యాంకును ఆ గ్రామానికి తరళించాలి. అందరికి అనువుగా ఉన్న రత్నాపూర్ బ్యాంకును తరళిస్తే ఆందోనలు చేపడుతామని ఆమె అన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొండు.అంజన్న, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత్ రావు, మండల బిజెపి అధ్యక్షులు కొండు లక్ష్మణ్, కొవ్వూరి సురేష్, సందెవేన కుమార్,పానగంటి వీరేశం,బాద్రాపు కృష్ణ మూర్తి,కెక్కర్ల.సమ్మయ్య, సారయ్య,మండలి శంకర్, పానగంటి.ప్రశాంత్, జక్కుల శ్రీనివాస్, బెజ్జల రాజయ్య, కాపర్తి వెంకటేష్, కొండు వేణు,మెడగొండ రవి,ఒర్రె సురేష్,వేముల రాజు,కట్ట సంతోష్, భోగే సతీష్,చింతమ్ కిరణ్,బీమిని రమేష్,ఇండ్ల అవినాష్ తదితరులు సంతకాలు చేశారు.

# ఘనంగా ప్రీ గ్రాడ్యువేషన్ డే వేడుకలు

**-ప్రిన్సిపాల్ మనోజ్**




**చురకలు విలేఖరి వీణవంక మార్చి 20 :** వీణవంక మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రీ గ్రాడ్యువేషన్ డే వేడుకలను ప్రిన్సిపాల్ మనోజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ఆఫ్ ట్రినిటీ గ్రూప్స్ జాన్ థామస్ విద్యార్థులు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. 2001లో కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభించడం జరిగిందని నేటికి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. విద్యార్థులు తల్లిదండ్రుల సహకారం మరువలేనని అన్నారు. ఈ స్కూల్లో చదువుకున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని తెలిపారు. కేరళ స్కూల్లో చదివిన అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, ట్రస్మ నియోజకవర్గం అధ్యక్షుడు పుల్లూరి సంపత్ రావు, కృష్ణ కుమార్, జోసెఫ్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం యువతి యువకులకు ఉపాధి కల్పనలో నిరుద్యోగులకు బాసట అవుతుందని తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం అమలుకు సహకరించిన ఐటీ మరియు శాసన సభ వ్యవహారాల మంత్రి గౌరవ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రామగిరి మండల నిరుద్యోగ యువతి యువకుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోంది దీని ద్వారా మూడు లక్షల వరకు ఆర్థిక సాయం ఆయా వర్గాలకు కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతుంది కాబట్టి యువతి యువకులు స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్ల పై వారు నిలబడేలా కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వనికి రామగిరి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియ జేయడం జరిగింది ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న లబ్ది దారుల జాబితాను ప్రకటిస్తామని రాష్ట ప్రభుత్వం తెలిపింది.



# ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న ఎల్ఐసి ఏజెంట్లు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** హక్కుల సాధనకై ఎల్ఐసి ఏజెంట్లు ఢిల్లీలో జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. ముఖ్యంగా పాలసీదారులకు బోనస్ పెంచడం కోసం మరియు పాలసీలపై విధించే జిఎస్టిని తొలగించడం కోసం మహా ధర్నా నిర్వహించారు. ఇందులో మంథని ఎల్ఐసి సాటిలైట్ ఆఫీస్ ఏజెంట్లు పాల్గొనడం జరిగింది. ఈ ధర్నాలో సయ్యద్ వాజిద్ పాషా, పాలోజీ నరసింహ చారి, తన్నీరు లక్ష్మణ్, కొప్పుల బాలయ్య, మాచిడి రమేష్ గౌడ్, తోపాటు ఏజెంట్లు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలానికి రూ.2 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే కవ్వంపల్లి

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 20 :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద బెజ్జంకి మండలంలో సీసీరోడ్లు,డ్రైనేజీల నిర్మాణం కోసం సిద్దపేట జిల్లా నుంచి 2 కోట్ల రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. బెజ్జంకికి రూ. 30లక్షలు,దాచారానికి రూ. 30లక్షలు,గుండారానికి రూ. 20 లక్షలు,కల్లెపల్లికి రూ. 20లక్షలు, లక్ష్మీపూర్‌కు రూ. 20 లక్షలు, రేగులపల్లికి 10లక్షలు,తోటపల్లికి రూ. 0 లక్షలు, వీరాపూర్‌కు 10లక్షలు,దేవక్క పల్లికి 10లక్షలు,బేగంపేటకు రూ. 20లక్షలు, వడ్లూర్ కు 20 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు.



**తిమ్మాపూర్ మండలానికి రూ 48.15 లక్షల జడ్పీ నిధులు**

తిమ్మాపూర్ మండలానికి జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి 48.16 లక్షల రూపాయలు మంజూర య్యాయి.మంజూరయ్యాయి. ఈ మేరకు పరిపాలన అనుమతులు లభించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని రేణికుంట గ్రామంలో ఓపెన్ బావికి 6 లక్షలు, తిమ్మాపూర్ ఎస్సీ కాలనీలో గల బావిలోడ్రిల్లింగ్, పంప్ సెట్‌కు లక్షా 15వేలు, మహాత్మానగర్‌లో గల జ్యోతీబా ఫూల్ ఆశ్రమ పాఠశాల,కళాశాలలో మంచినీటి కల్పనకు కూ. 5 లక్షలు, సాహెబ్ పల్లిలో ఓపెన్ బావిని హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓహెచ్ఎస్ఆర్)గా మార్చేందుకు రూ. 5 లక్షలు, ఇందిరానగర్ లో అలువాల రాజమల్లవ్వ ఇంటి నుంచి అల్తాఫ్ ఇంటి వరకు పైపు లైన్, పంపుసెట్ల కు రూ. 2 లక్షలు, మంచినీటి సరఫరా పథకం పెంపుదల కోసం జూగుండ్లకు లక్ష రూపాయలు, మహాత్మానగర్ కు రూ. 3లక్షలు, బోరు వేసి పంపు సెట్ల బిగింపునకు మక్తపల్లికి రూ. 2 లక్షలు, నల్లగొండకు లక్షా 20 వేలు, నల్లగొండ లోని గంగిరెద్దురోళ్ల కాలనీలో లక్షా 50వేలు, నర్సింగపూర్ లో పంపుసెట్ కోసం రూ. 80వేలు, నేదునూరులోపాత ఎస్సీ కాలనీ నుంచి ఓహెచ్ఎస్ఆర్ వరకు పైపు లైన్ నిర్మాణానికి రూ. 4 లక్షలు, కొత్తగా బోరు వేసి పంపు సెట్ బిగింపు కోసం రూ.లక్షా 25 వేలు, నుస్తులాపూర్ లో మజీద్ రాజయ్య ఇంటి నుంచి అలువాల మల్లయ్య ఇంటి వరకు పైపు లైన్ వేయడానికి రూ. 2 లక్షలు, అలాగే ఒడ్నాల లక్ష్మీపతి ఇంటి నుండి నోముల అంజయ్య ఇంటి వరకు పైపు లైన్ కు మరో లక్షా 50 వేలు, పోచమ్మగుడి నుంచి నర్సరీ వరకు పైపు లైన్ నిర్మాణానికి లక్ష రూపాయలు, రాంహనుమాన్ నగర్ లో బోర్ బావి తోపాటు పైప్ లైన్ వేసేందుకు రూ.లక్షా 70వేలు, రేణికుంట లో పైపు హౌజ్ నుంచి పండుగ రాజయ్య ఇంటి వరకు పైప్ లైన్ వేయడానికి లక్షా 50వేలు, తిమ్మాపూర్ లో పంపుసెట్, పైపు లైన్ కోసం లక్షా 60 వేలు, వచ్చునూరులో పంపుసెట్, పైపు లైన్ కోసం లక్షా 60వేలు మంజూరయ్యాయి.

# ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వేడుకలు

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 20 :** వీణవంక మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ ను ఘనంగా డీజే పాటలతో,బస్టాండ్ ఆవరణము నుండి శివాలయ టెంపుల్ వరకు బైక్ ర్యాలీతో స్వాగతించి,రెండు దేవాల యాలకు వాటర్ రిఫ్రిజిరేటర్లు ,ప్రారంభించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి పేద విద్యార్థులకు సుమారు పదిమంది పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందించడంతో పాటు పేద కుటుంబాలకు రెండు బస్తాల బియ్యం అందించి, జమ్మికుంట ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో



దాదాపు 200 నుండి 300 మందికి డయాబెటిస్ ఉచిత చెకప్ చేయించడం , దీనితోపాటు మందులు కూడా ఇవ్వడం జరిగింది.వీణవంక మండలం లోని వికలాంగుల సంఘానికి 14 వేల రూపాయల ఆర్థిక సాయంఅందజేశారు. ఈ సందర్భంగా వీణవంక జోన్ చైర్మన్ రామిడి శ్రీధర్ మాట్లాడుతూ..వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ వీణవంక మండలానికి రావడం వారి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు చేయడం మా వీణవంక వాసవి క్లబ్,వనిత క్లబ్, జమ్మికుంట వికెఎస్పి వారికి ఎంతో సంతోషంగా ఉంది.రాబోయే రోజులలో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపడతామని హర్షం వ్యక్తం చేశారు. వాసవి క్లబ్, వనిత క్లబ్, నడికుడ కొత్త క్లబ్బులు కూడా ఆవిష్కరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నే షనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , రీజినల్ ఇంచార్జ్ పవిత్రం శ్రీనివాస్, గవర్నర్ ఇల్లందుల కిషోర్, రీజినల్ సెక్రటరీ నూక కృష్ణ,ఆర్ సి ఐత రమాదేవి,ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణు కుంట్ల శ్రీనివాస్,వాసవి క్లబ్ అధ్యక్షులు చిట్టిమల్ల హరిబాబు, అయిత స్వాతి, శ్రీనివాస్, రమేష్ , వీణ శ్రీ, , జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ లెంకలపల్లి శరత్ , వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వామనాశ్రమ స్వామీజీ పట్టాభిషేకం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 20 :** వైశ్యకుల గురు శ్రీ శ్రీ వామనాశ్రమ స్వామీజీ 21వ పట్టాభిషేకం కార్యక్రమం ఆదిలాబాదులో జరుగగా గురు సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మైలారపు లింబాద్రి హాజరయ్యారు. ఈ సందర్బంగా స్వామివారి ఆశీర్వచనం తీసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



## ఏకగ్రీవ ఎన్నిక

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 20 :** మెట్ పల్లి శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శి ఏకగ్రీవం ఎన్నికయ్యారు. బుధవారం విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులుగా కొండ మురళి, కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్ నామినేషన్ దాఖాలు చేశారు. ఎవరు కూడ నామినేషన్ దాఖాలు చేయకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. గురువారం సంఘ మాజీ అధ్యక్షులు సుతాహరి గజేంద్ర భీష్మ, మ్యాడపు అశోక్, కోడిమ్యాల వెంకటస్వామి, సీనియర్ సభ్యులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్షుడిగా కొండ మురళి, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను సంఘ సభ్యులు అభినందించి శాలువాతో సన్మానం చేశారు. తమను ఏకగ్రీవం ఎన్నికల సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## జ్ఞాపకార్థ కూటమికి హాజరైన సమతా సైనికులు



### -ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యం అందజేత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్(ఎన్టిపిసి) మార్చి 20 :** రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్ సభ్యుడు దొడ్డే శ్రీనివాస వర్మ తండ్రి దొడ్డే రాజయ్య(70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి జ్ఞాపకార్థ కూటమిని ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరైనారు .ఈ సందర్భంగా మృతుడు రాజయ్య చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. తక్షణ సాయంగా 25 కిలోల బియ్యం అందించారు సమతా సైనిక్ దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా అండగా ఉంటామని భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దుర్గం ప్రమీల,.జిమ్మిడి అశోక్ చీమల ఆనంద్. చందనగిరి శివ ప్రసాద్. ఆత్రం హరీష్, రాకం శ్రీనివాస్ , పుట్ట సుధాకర్ , దొడ్డే శ్రీనివాస్ వర్మ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 20 :** వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన నల్లగోని కనకయ్య 57 రోజువారీ కల్లు గీసే క్రమంలో గురువారం సాయంత్రం కూడా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో తాటి చెట్టు నుండి కిందకు దిగుతుండగా మార్గమధ్యలో మోకుజారడంతో ఒక్కసారిగా కనకయ్య కింద పడడంతో కనకయ్య ఎడమ కాలుకు మరియు ఎడమ కన్నుకు కుడి భుజానికి బలంగా దెబ్బ తగిలింది. అది చూసిన స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి పైలెట్ కాజా కలీలుల్లా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



## అన్ని వర్గాలను మోసం చేసే బడ్జెట్

**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 20 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్రం లోని బడుగు బలహీనవర్గాలను మోసం చేసే విధంగా ఉందని బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అవారి చందు విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ లో కేవలం 7శాతం మాత్రమే కేటాయించడం ప్రభుత్వానికి విద్య వ్యవస్థ పట్ల ఉన్న చిత్త శు ద్ధి తెలుస్తుందన్నారు. మహాలక్ష్మి ద్వారా మహిళలకు 2500 రూ. ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం,చేయూత ద్వారా వృద్దులకు, వితంతులకు, బీ డి కార్మికులకు 2వేల నుండి 4 వేలు పెంపుపై విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, నిరుద్యోగ భృతి 4 వేలు,ఈ బడ్జెట్ లో ఊసే లేదని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే రైతులను దగా చేసే ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు.



## అంగన్వాడి కేంద్రాల ద్వారానే పౌష్టికాహారాల పంపిణీ

**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 20 :** అంగన్వాడి కేంద్రాల ద్వారానే పౌష్టికాహారాల పంపిణీ జరుగుతుందని మెట్ పల్లి ఐసీడిఎస్ ప్రాజెక్టు అధికారి మణమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని రహేమత్ పుర-1 అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్లను స్టాకుతో సరిపోల్చుకున్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలతో సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారానే పౌష్టికాహారాల ను అందిస్తున్నట్లు తెలిపారు. పాలు, కోడిగుడ్లు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.దీని ద్వారా పుట్టబోయే బిడ్డలకు మరియు తల్లులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆమె తెలిపారు. ఈ తనిఖీలో సిడిపివోతో పాటు సూపర్ వైజార్ భారతి పాల్గొన్నారు.



## కోఆర్డినేటర్లను సన్మానించిన జువ్వాడి

**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 20 :** దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు చేయడానికి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా కత్తి వెంకటస్వామి, సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గల కోఆర్డినేటర్ గా ఎండి అవేజ్ లు నియమితులయ్యారు. గురువారం వారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం

**చురకలు ప్రతి నిధి,కరీంనగర్, మార్చి, 20 :** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సందర్శించారు. డివిజన్ పరిధి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు



గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి,రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం,పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపిఎస్ తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ నియోజకవర్గంలో గంగుల సుడిగాలి పర్యటన

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 20 :** కరీంనగర్ నియోజకవర్గం లో మాజీ మంత్రివర్యులు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విస్తృతంగా పర్యటించారు. మొదటగా కొత్తపెల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గంగులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాలను అందించి శాలువాతో సత్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినటువంటి సి ఆర్ ఆర్ నిధులు సుమారు నాలుగు న్నర కోట్ల రూపాయలతో ఖాజీపూర్ నుండి ఐలవాని పల్లెకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. కాంట్రాక్టర్లకు అధికారులకు తగు సూచనలు చేశారు.రోడ్డును నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అక్కడినుండి కరీంనగర్ పట్టణంలోని 21వ డివిజన్ సీతారాంపూర్ కు చేరుకున్న ఎమ్మెల్యే గంగుల స్థానిక మాజీ కార్పొరేటర్ జంగిలి సాగర్ తో కలిసి,డిఎంఎఫ్ టి నిధులు సుమారు 40 లక్షల రూపాయలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. తదనంతరం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గోపాలపూర్ వార్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు కోటిన్నర రూపాయల సిఆర్ఆర్ నిధుల ద్వారా గోపాలపూర్ నుండి మల్లికార్జున స్వామి



ఆలయానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినప్పటికీ ప్రజలకు చేసింది శూన్యమన్నారు.కరీంనగర్ నియోజక వర్గంలో సాగు నీరంధక పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు అయినా నియోజకవర్గానికి ఒక్క రూపాయి మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు.పలువురు ప్రజాప్రతిని తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ నియోజకవర్గం లో మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల విస్తృత పర్యటన**

గురువారం రోజున కరీంనగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విస్తృతంగా పర్యటించారు. మొదటగా కొత్తపెల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గంగులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాలను అందించి శాలువాతో సత్కరించారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినటువంటి సిఆర్ఆర్ నిధులు సుమారు నాలుగున్నర కోట్ల రూపాయల తో ఖాజీపూర్ నుండి ఐలవాని పల్లెకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. కాంట్రాక్టర్లకు అధికారులకు తగు సూచనలు చేశారు. రోడ్డును నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అక్కడినుండి కరీంనగర్ పట్టణంలోని 21వ డివిజన్ సీతారాం పూర్ కు చేరుకున్న ఎమ్మెల్యే గంగుల స్థానిక మాజీ కార్పొరేటర్ జంగిలి సాగర్ తో కలిసి,డిఎంఎఫ్టి నిధులు సుమారు 40 లక్షల రూపాయలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు.తదనంతరం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గోపాల పూర్ వార్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు కోటిన్నర రూపాయల సిఆర్ఆర్ నిధుల ద్వారా గోపాలపూర్ నుండి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.కరీంనగర్ నియోజకవర్గంలో సాగు నీరంధక పంటలు ఎండిపోతున్నా యని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు అయినా నియోజకవర్గానికి ఒక్క రూపాయి మంజూరు కాకపోవడం శోచనీయమ న్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కొత్తపెల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత- మహేష్, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, బి ఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, ఖాజీపూర్ మాజీ సర్పంచ్లు, శేఖర్ రావు శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, లింగయ్య. లు ఉన్నారు.మరియు గోపాలపూర్ వార్డు లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నగర బి ఆర్ఎస్ శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ సర్పంచ్ ఊరడి మల్లారెడ్డి- మంజుల, ఉపసర్పంచులు సుంకిశాల సంపత్ రావు, అరే శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి, వైస్ చైర్మన్ గోనె నరసయ్య, బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు 100శాతం రుణమాఫీ చేయాలి

**-రోళ్ళవాగు షెటర్ వెంటనే బిగించాలి**
**-బీర్ పూర్‌లో బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా**

**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 20 :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో బీర్ పూర్ మండల



కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారిడీగా ఉందని, రైతులకు రుణమాఫీ పూర్తి కాకపోవడం, సన్నవడ్లకు బోనస్ ప్రకటించి ఇవ్వకపోవడం రైతు భరోసా పేరు మీద రైతులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వెంటనే రోళ్ళవాగు శెటర్ బిగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, రోళ్ళవాగు శెటర్ బిగించకపోతె జగిత్యాల జిల్లా కేంద్రంలో ధర్నా చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, మండల అధ్యక్షులు నేరెల్ల సుమన్ గౌడ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మెరుగు రాజేశం, గ్రామశాఖ అధ్యక్షులు గడ్డమీది రామచంద్రం, నేరెల్ల కృష్ణమూర్తి, అక్కినపెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



**-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 20 :** ఈ నెల 23 కరీంనగర్ లో జరిగే కేటీఆర్ సభను విజయ వంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ మాట్లాడుతూ ఈనెల 23 ఆదివారం కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు కరీంనగర్ లోని సత్యలక్ష్మి గార్డెన్స్ లో జరగబోయే సమావేశానికి కొడిమ్యాల మండలం నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేసి గద్దెనెక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. కెసిఆర్ పాలనలో సబ్బండ వర్గాల అభివృద్ధి ధ్యేయంగా చొప్పదండి నియోజకవర్గం వాటర్ హబ్ గా మార్చి మరో సీమగా తయారు చేసుకోగా.. నేడు కాంగ్రెస్ పాలనలో కరువు సీమ గా మారి రైతులు నీళ్ల కోసం అలమటిస్తున్న తీసుకువచ్చారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎదురు చూస్తున్నరని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరంల నరేందర్ రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు అంకం రాజేశం, యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ సుకుర్, యూత్ పట్టణ అధ్యక్షులు మొగిలి రాకేష్, మాజీ సర్పంచులు గరిగంటి మల్లేశం, ఏగుర్ల తిరుపతి,మల్యాల నరేష్, బొడ్డు రమేష్,గ్రామ శాఖల అధ్యక్షులు ఆకునూరి మల్లయ్య, బాశం పరశు రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, రైతుబంధు సమితి మాజీ జిల్లా సభ్యులు బండపల్లి అంజన్ కుమార్,పార్టీ ఉపాధ్యక్షులు గుండు హనుమయ్య, రొడ్డ శరత్, పర్లపల్లి ప్రభుదాస్, నాయకులు లేగల రాజేశం, రామంచ లక్ష్మణ్, శంకు రాజ్, తాండ్ర్యాల పోచయ్య, రాజ్ పాల్, బోనగిరి లక్ష్మీనరసయ్య, చాంద్ పాషా, అరుణ్, జాగిలపు బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఆనంద దినోత్సవం



**చురకలు విలేకరి,జగిత్యాల, మార్చి 20 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆనంద దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు 70 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవిత పరమార్థం ఆనందంగా జీవించడమేనన్నారు. సీనియర్ సిటీజేన్లు నిన్నటి గురించి చింతించడం ,రేపటి గురించి ఆలోచించడం మానివేసి నేటిని ఆస్వాదించడమే ఆనందానికి అసలైన మార్గమని సూచించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్ల జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, మెట్ పల్లి కోశాధికారి వి.ప్రభాకర్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మహిళా నేతలు రాధ, జలజ,నాయకులు సత్యనారా యణ,దేవేందర్ రావు,నారాయణ, మారుతీ రావు,సామ సత్యమ్ రావు, గడ్డమీది మారుతి,తదితరులు పాల్గొన్నారు.